మనం

అనంతపురం/శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 5 - నవంబర్ - 2026 : పేజీలు 8

కుందుర్పి మండల సర్వతోముఖాభివృద్ధే చేయడమే నా లక్ష్యం



- ప్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- కుందుర్పి మండల వైఎస్సార్ సీపీ, జెడ్ పీటీసీ అభ్యర్థి
- ఎస్,కె, శ్రీదేవి సుదర్శన్ రెడ్డి ఓటరు దేవుళ్ళకు విజ్ఞప్తి

కుందుర్పి నవంబర్ 4, (మనంన్యూస్) ; కుందుర్పి మండల సర్వోతో ముఖాబివృద్ధే నా లక్ష్యమని ఆదిశగా ముందుకు పయ నిస్తానని, గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసేలా విధి నిర్వ హణలో అంకితభావంతో పని చేస్తానని ,కుందుర్పి మండల వైయస్సార్ సిపి జెడ్ పిటిసి అభ్యర్థి ఎస్,కె, శ్రీదేవి సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం కుందుర్పి మండలంలోని

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించిన ఎంపి అంబిక



అనంతపురం నవంబర్ 4 మనంన్యూస్ : అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఫ్లైఓవర్ (రాంనగర్ ఫ్లైఓవర్) పై బైక్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని గమనించిన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ వెంటనే

మిగతా 2లో



ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలి

- 5వ తేదీన పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి
- నగరంలోని జేఎన్టీయూలో ఏర్పాటుచేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 04 మనం న్యూస్ : జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో

మిగతా 2లో

తాటతీస్తాం... పోలీస్ శాఖ

- పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు
- ప్రత్యేక బలగాలతో గ్రామాల్లో నిఘా



ఆత్మకూరు నవంబర్ 4 మనం న్యూస్ : స్థానిక ఎన్నికల్లో ప్రజాస్వామ్యంబద్ధంగా ఎన్నికలు జరగాలి రాజకీయ పార్టీల నాయకులు చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే తాటతీస్తామని పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు ఒక బుధవారం మండలంలో జరిగే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు ప్రభుత్వాదేశాల మేరకు పోలింగ్ అధికారులను గ్రామాల వారిగా వాహనాలలో పంపించారు ఎటువంటి చట్ట వ్యతిరేక పనులకు తావివ్వకుండా

మిగతా 2లో

అనంత"లో అసాధ్యుడు!!





ఎన్నికల అధికారుల నుండి నగరపాలక మేయర్‌గా డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న బీసీ రమేష్ గౌడ్

అనంతపురం, నవంబర్ 4, మనంన్యూస్: ఇటువైపు మాజీ ఎమ్మెల్యే అనంత, ఆయన సోదరులు. అటువైపు రాష్ట్ర, కేంద్ర అధికారంలో ఉన్న నేతలు స్పష్టమైన హామీలు ఇస్తూ ప్రచారాలు సాగించారు. అంతే ఇంకేముంది అధికారంలో ఉన్నది వారే స్థానికం కూడా వారిదే అని అందరూ భావించారు. అయితే కూటమి అభ్యర్థి అజేష్ తెలివితేటలు వైసిపి మేయర్ అభ్యర్థి బీసీ రమేష్ ముందు పారలేదు. రమేష్ పాతికేళ్ల జీవితమంతా బిసి విద్యార్థి నేత నుండి నాయకుడిగా ఎదిగాడు. తనకంటూ ఒక సైన్యాన్ని కూడా ఏర్పాటు చేసుకున్నాడు. దానికి తోడు ఆర్థికంగా కూడా ఎదిగాడు. అదే ఆయనకు వైసిపిలో మేయర్ స్థానాన్ని దక్కేలా చేసింది. పార్టీలో రమేష్‌కు అనంత మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించడంతోపాటు గెలుచుకునే వరకు

మిగతా 2లో

- నగరపాలక మేయర్ పీఠంపై బీసీ రమేష్ గౌడ్
- 5981, పైచిలుకు ఓట్లతో కూటమి అభ్యర్థిపై గెలుపు
- అగ్ర నేతల ప్రసంగాలను నమ్మకమైన హామీలను తిప్పికొట్టిన వైనం
- తెదేపా క్రాస్ వెన్నుపోటుతో కమలం బలి
- గత స్థానికంతో పోలిస్తే 2026 బలహీన పడిన వైసీపీ
- హామీల అమలుపైనే అనంత ప్రజానీకం ఆశలు
- కీలకమైన డిప్యూటీ మేయర్‌పై తాజాగా పలువురి కన్ను?

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి తక్షణ సహాయం అందించిన ఎంపి అంబిక

స్పందించి మానవతా దృక్పథంతో సహాయక చర్యలు చేపట్టారు.వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించడంతో పాటు, ఫ్లైఓవర్‌పై నిలిచిపోయిన ట్రాఫిక్‌ను క్లియర్ చేయించి వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. గాయపడిన వ్యక్తికి మంచినీరు అందించి, మెరుగైన వైద్యం కోసం ఆటోలో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే బాధితుడు అందుకు అంగీకరించకపోవడంతో 108 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎం.పి.మాట్లాడుతూ వాహనదారులు అతివేగానికి దూరంగా ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు జరిగి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు.

తాటతీస్తాం... పోలీస్ శాఖ

గ్రామాలలో సీసీ కెమెరాలు పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు పోలీస్ ప్రత్యేక బలగాలు ఏర్పాటు చేయడం జరిగింది అంతే కాకుండా నాలుగు డ్రోన్‌లుతో ద్వారా నిగా పెట్టాం ఎన్నికలలో రిగ్గింగ్ లాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఉపేక్షించ కూడదని ఎన్నికల కమిషనర్ నుండి ఆదేశాలువచ్చాయన్నారు పోలింగ్ నిర్వహించే గ్రామాల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ఓటింగ్ జరిగేలా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా పోలీసు యంత్రాంగం అధికారులు చెప్తున్నారు అధికార పక్షమైన ప్రతిపక్షమైన నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీస్ వ్యవస్థ ఏ విధంగా ఉంటుందో వారికి గుర్తు వచ్చేలా వ్యవహరిస్తామని పోలీస్ శాఖ అధికారులు చెప్తున్నారు రాజకీయ పార్టీలు సహకరించి శాంతియుతంగా పోలింగ్ జరిగేలా చూడాలని కోరారు

అనంత "లో అసాధ్యుడు!!

కూడా ఆ పది రోజులు రేయి పగలు శ్రమించాడు అన్నది అక్షర సత్యం. అనంత తెలివితేటలు, ఉద్యమ నాయకుడిగా రమేష్ వేసిన పాచిక కూటమి శ్రేణుల్లో వెన్నుపోటుకు కారణంగా మారి బిజెపి మేయర్ అభ్యర్థి అజేష్ కు ఓటమి చవిచూపించాయి. కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కూడా స్థానిక చరిత్ర తిరగరాసేలా అనంతపురం రాజకీయ చరిత్రలో అసాధ్యమనుకున్నది సుసాధ్యమైంది. **బీసీ రమేష్ గౌడ్** అనంత నగరపాలక మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. అది కూడా ఆర్ కృష్ణయ్య లాంటి బీసీ రథసారథులకు కూడా సవాల్ విసురుతూ విజేయుడిగా నిలిచాడు. కూటమి అభ్యర్థిపై ఏకంగా **5981 ఓట్ల భారీ మెజారిటీతో** గెలుపొందారు. కూటమి అగ్ర నేతల ప్రసంగాలు, వరదలా వచ్చిన హామీలు, అధికార బలం – ఏదీ రమేష్ గౌడ్ దూసుకుపోయిన దూకుడు ముందు నిలబడలేకపోయాయి.ఈ ఎన్నికల్లో మరో కీలక అంశం –**తెదేపా క్రాస్ వెన్నుపోటుతో కమలం బలి** అయిందన్న వాదన బలంగా వినిపిస్తోంది. అంతర్గత కుట్రలు, టికెట్ల గందరగోళం కూటమిని ముంచేసిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు 2021 స్థానిక ఎన్నికలతో పోలిస్తే **2026లో వైసీపీ బలహీనపడింది** అనేది కూడా ఈ ఫలితం తేటతెల్లం చేసింది. గతంలో 50కి 48 వైసీపీ కైవసం చేసుకుంటే ఈ స్థానిక ఎన్నికల్లో 62 స్థానాలకు గాను 21 మాత్రమే గెలిచింది. అయితే సగానికి సగం కూడా గెలవలేకపోయింది.ఓటు శాతం కూడా టీడీపీకి సంబంధించిన కార్పొరేటర్లకు పెరిగింది కానీ మేయర్ కు మాత్రం క్రాస్ ఓటింగ్ తో సొంత ఇంటి వారే దెబ్బతీశారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు అనంత ప్రజానీకం ఆశలన్నీ హామీల అమలుపైనే ఉన్నాయి. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారా? అని ఎదురుచూస్తున్నారు. అందులో మరీ ముఖ్యంగా అనంతలో ప్లాస్టిక్ నియంత్రణ, పరిశుభ్రతకు పాటుపడడం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం, అవినీతి అక్రమాలకు అవకాశం లేకుండా ఆనంద నగరాన్ని అభివృద్ధి చేయడంలాంటిహామీలనురమేష్‌గౌడ్ ఎప్పుడు నెరవేరుస్తాడు అన్నది వేచి చూడాల్సి ఉంది. ఈ హామీల నెరవేర్చడంలో సొంత నిర్ణయాలు తీసుకుంటాడా పార్టీకి దిక్సెన అనంత సూచనలు పాటిస్తాడా అన్నది కూడా నేడు ప్రజల్లో నెలకొన్న ప్రశ్నగా మారింది. అదే సమయంలో **కీలకమైన డిప్యూటీ మేయర్ పీఠంపై** ఇప్పుడు తాజాగా పలువురు కన్నేశారు. ఆ పీఠం ఎవరికి దక్కుతుందనేది నగరంలో మరో హాట్ టాపిక్ గా మారింది. డిప్యూటీ మేయర్ పదవి మహిళకు దక్కే అవకాశం ఉందని, అయితేఆ పదవి ఎక్కువ స్థానాలు సొంతం చేసుకున్న కూటమికి దక్కుతుందా, మేయర్ స్థానాన్ని కైవసం చేసుకున్న వైసిపి, పలువురు కార్పొరేటర్ల ను వారి పరం చేసుకొని సొంతం చేసుకుంటుందా అన్నది తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం కూటమిలో గెలిచిన పలువురు కార్పొరేటర్లు మరోలా తలలు పట్టుకుంటున్నారు. తమ సమస్యలు తమ డివిజన్ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి, ప్రతిపక్షంలో ఉన్న మేయర్ కా, అధికారపక్షంలో ఉన్న ఎమ్మెల్యేగా, ప్రస్తుతం ఎమ్మెల్యే కంటే మేయర్ కే నగరపాలకలో ఫుల్ పవర్ ఉంటుంది అన్నది అక్షర సత్యం. అందులోనూ ఈసారి ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి నేరుగా ప్రజల చేత ఎన్నుకోబడ్డాడు. ఇలాంటి అనంత నగరపాలక మరోహాట్ టాపిక్ కథనంతో మనం మరోసారి పాఠకుల ముందుకు వస్తుంది.

ఎన్నికలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ త్వరితగతిన పూర్తి కావాలి

మొదటిపేజీ తరువాయి...

ఏర్పాటుచేసిన మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తో కలిసి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ రేపటి 5వ తేదీన జిల్లాలో జప్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. జప్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రానికి సంపూర్ణ సామగ్రి అందేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల అధికారులకు మెటీరియల్ పంపిణీ వేగంగా పూర్తి చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కోసం అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతానికి అయితే ఎటువంటి సమస్యలు లేవన్నారు. ఈరోజు సాయంత్రం లోపల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం.. పోలింగ్ స్టాఫ్ చేరుకునే లొకేషన్స్‌లో కూడా దానికి సంబంధించిన ఏర్పాట్లు, భోజనం ఏర్పాట్లు, వసతి లాంటి సౌకర్యాలు అన్నీ కూడా చేశామన్నారు. ఈరోజు డిస్ట్రిబ్యూషన్ కూడా చాలా చక్కగా జరుగుతున్నాయని, ప్రతి చోట కూడా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో షామియానాలు, ఇతర ఏర్పాట్లు చేసుకోవడం జరిగింది.. జోనల్ ఆఫీసర్స్, రూట్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క పోలింగ్ బూత్ కి సంబంధించిన మెటీరియల్స్ ఆ పోలింగ్ సిబ్బందికి అందజేయడం జరుగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రేపటి పోలింగ్ సంబంధించి లా అండ్ ఆర్డర్ ఏర్పాట్లు కూడా చాలా వరకు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, అన్ని ఏర్పాట్లు సజావుగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ జప్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకుసంబంధించిపోలింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్టమైన బందోబస్తు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పోలింగ్ మెటీరియల్ అన్ని కేంద్రాలకు చేరేందుకు బందోబస్తుఏర్పాటుచేశామన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపిడిఓ, తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి మండల సర్వతోముఖాభివృద్ధే చేయడమే నా లక్ష్యం

మొదటిపేజీ తరువాయి...

వివిధ గ్రామాలు అభివృద్ధికి జెడ్ పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు, తనకు కేటాయించిన ఫ్యాన్ గుర్తుకు మి అమూల్యమైన ఓటు వేసి , జెడ్ పిటిసి, ఎంపీటీసీగా అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.బుధవారం కుందుర్పిలో గ్రామంలో నూతన వైసిపి జెడ్ పిటిసి అభ్యర్థి ఎస్ ,కె, శ్రీదేవి సుదర్శన్ రెడ్డి మనం సినీయర్ జర్నలిస్ట్ బి కోదండ రాములుతో మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ మండల పరిధిలోని గ్రామాలులో నెలకొన్న ప్రజాహిత సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలనే ఉద్దేశంతో జెడ్ పిటిసి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినట్లు పేర్కొన్నారు.గతంలో మలయనూరు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఎస్,కె, సుదర్శన్ రెడ్డి ఐదేళ్ల పాటు సమర్థ వంతంగా అభివృద్ధి చేసేలా పనిచేసానని తెలిపారు.అంతేకాకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆ పార్టీ ఆవిర్భావం నుంచి నేటిదాకా పనిచేస్తూ ఆ పార్టీకి సినీయర్ యువ నాయకుడుగా తనవంతు శక్తివంచన లేకుండా సేవలు అందించానని గుర్తుచేశారు.జెడ్పిటిసి గా ప్రజలు తనను గెలిపిస్తే పార్టీ నాయకుల సహకారంతో గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు త్రికరణ శుద్ధిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సర్వతోముఖ అభివృద్ధే తన లక్ష్యమని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎస్ కె శ్రీదేవి సుదర్శన్ రెడ్డి తెలిపారు. కాగా ఓటర్లు దేవుళ్ళు ఫ్యాన్ గుర్తుకు జెడ్ పిటిసి, ఎంపిటిసి అభ్యర్థిలునుకు మి విలువైన వజ్రాయుధం మైన ఓటును వేసి తనను తమ , ఎంపీటీసీ లు అభ్యర్థులను ముఖిలిత హస్తాలతో జోడించి నమస్కారించి గెలిపించాలని వారు ఓటరులును విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్యూ లైన్‌లో పంపే విధంగా చూడాలి

- జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తులో ఉన్న సిబ్బంది అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వర్తించండి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్



అనంతపురం, నవంబర్ 04 మనం బ్యూరో : పోలింగ్ ప్రారంభం నుండే ఓటర్లను క్యూ లైన్లలో పంపే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సుద్దతో లైన్లు వేయించి, 100 మీటర్ల హద్దు దాటిన తరువాతనే పార్టీ టెంట్లు వేసుకునేలా చూడాలన్నారు.ఓటు వేసే వారిని మినహాయించి, మిగిలిన వ్యక్తులు ఎవ్వరిని 100 మీటర్ల పరిధిలోకి రాకుండా చూడాలన్నారు .పార్టీ గుర్తులు, కండువాలు వేసుకొని, సంజ్ఞలతో ఓటర్లను ప్రభావితం చేయకుండా చూడాలన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలలో విధులు నిర్వహించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలని...ఎటువంటి అల్లర్లు జరగకుండా రూట్ మొబైల్స్, ఫ్లైకింగ్ ఫోర్స్ లతో సమన్వయం చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి ఎన్నికల సంఘం నిషేధించిన ఎలెక్ట్రానిక్ వస్తువులు, ఫోన్లు, వాటర్ బాటిల్స్ తీసుకొని వెళ్లకుండా చూడాలన్నారు.పోలింగ్ అధికారి కోరితే తప్ప పోలీసు సిబ్బంది ఎవ్వరూ పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లవద్దని సూచించారు.పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి గుంపులు, అనధికారిక సమావేశాలు జరగకుండా చూడాలన్నారు.పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులను సురక్షితంగా స్ట్రాంగ్ రూంలకు తరలించే విధంగా భద్రత చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టమని, అటువంటి వాటిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎక్కడైనా, ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించేలా ప్రత్యేక బలగాలు, మొబైల్ పోలీసు బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఓటరు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురి కాకుండాస్వేచ్ఛగా తమఓటుహక్కును వినియోగించుకునేలా పూర్తి భద్రత, భరోసా కల్పించాలని ఎన్నికల విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.


పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాలి

– ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలి – అగళి ఎస్ఐ నరసింహుడు

రొళ్ల, నవంబర్ 04,మనంన్యూస్: నేడు మండలంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాల్సిందిగా రొళ్ల ఎస్ఐ నరసింహుడు తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలశీలో 144 సెక్షన్, 30 యాక్ట్,ఎంసీసీ అమలులో ఉన్నందున ఎక్కడకూడా గుంపులుగా జనాలు గుమిగూడరాదన్నారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు మినహా ఇతరులు 100మీటర్లు పరిధికి రాకూడదన్నారు.పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో రాజకీయ పార్టీలకు చెశే దినవారు ఓటర్లకు స్లప్స్ ఇవ్వడం నిషేదిశేచడ మైందన్నారు. ఓటు వేసిన వెంటనే ఓటర్లు తమ తమ నివాసాలకు వెళ్లాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు, చీప్ ఎజెంట్లుకు మాత్రమే నిబం ధనలు మేరకు పోలింగ్ స్టేషన్ లోకి ప్రవేశంనకు అనుమతిశీచడం జరుగుతుందన్నారు.వారుకూడా ఒకేసారి ఒకరు మాత్రమే వచ్చి అవసరమైన పరిశీలన తర్వాత అక్కడి నుండి వెళ్లి పోవాల న్నారు.పోలింగ్ స్టేషన్ లోకి ఓటరు ఎవరుకూడా మొబైల్ ఫోన్ తీసుకుని రాకూడదన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ పరిసరాలలో ప్రచారం చేయకూడదన్నారు.పార్టీకి చెందిన గుర్తులు, కండువాలను ప్రదర్శించడం పూర్తిగా నిషేదించడమైనాదన్నారు. సాయంత్ర 5గంటలు వరకు మాత్రమే ఓటర్లను తమ ఓటు వేసేందుకు అనుమతిచండం జరుగుతుందన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు, ఓటర్లు పోలింగ్ నిబంధనలను తుచా తప్పకుండా ఎన్నికల అధికారులకు, పోలీసులకు తమ వంతు బాధ్యతగా సహకరించాల్సిందిగా ఎస్ఐ నరసింహుడు కోరారు.



ధర్మవరం మున్సిపల్ పీఠంపై టీడీపీ కూటమి జయకేతనం...!





- 21,059 ఓట్ల భారీ మెజార్టీతో పరిసె సుధాకర్ ఘన విజయం
- వైసీపీ అభ్యర్థి కాచర్ల అంజిపై స్పష్టమైన ఆధిక్యం
- కూటమి శ్రేణుల్లో వెల్లివిరిసిన సంబరాలు
- గెలిచిన చైర్మన్, కౌన్సిలర్లకు మంత్రి, తెలుగుదేశం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ప్రత్యేక అభినందనలు

ధర్మవరం నవంబర్ 4, మనంన్యూస్ : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించింది. చైర్మన్ అభ్యర్థిగా బరిలో నిలిచిన టీడీపీకి చెందిన పరిసె సుధాకర్ 21,059 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. మంగళవారం స్థానిక బీఎస్సార్ పాఠశాలలో నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ఈ ఫలితాలు వెలువడ్డాయి.ఎన్నికలరిటర్నింగ్ అధికారి వెంకట రమణ వెల్లడించిన వివరాల ప్రకారం.. కూటమి అభ్యర్థికి స్పష్టమైన ఆధిక్యం లభించడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

భారీ మెజార్టీతో పరిసె సుధాకర్ విజయం... చైర్మన్ అభ్యర్థుల ఓట్ల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిసె సుధాకర్ 49,662 ఓట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాచర్ల అంజి 28,603 ఓట్లతో రెండో స్థానానికి పరిమితమయ్యారు. ఇరువురు అభ్యర్థుల మధ్య 21,059 ఓట్ల తేడా నమోదైంది.స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసిన బి. వెంకటేషులు రాయల్ 588, హయాజ్ 385, నబి 264, కళ్యాణి శెట్టి 127, కుమ్మర హరికృష్ణ 78, సత్య నిర్ధారణ 77 ఓట్లు సాధించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సాధించిన భారీ మెజార్టీ ఎన్నికల ఫలితాల్లో కూటమి ఆధిపత్యాన్ని స్పష్టం చేసింది.

ఓట్ల లెక్కింపులో ఇలా... మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం82,631 ఓట్లుపోలవగా, వాటిలో 79,784 ఓట్లుచెల్లుబాటయ్యాయి. 1,975 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి.నోటాకింద1,185 ఓట్లు నమోదయ్యాయి. బ్యాలెట్ బాక్సుల ద్వారా అధికారులు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించారు.

కూటమి శ్రేణుల్లో సంబరాలు... ధర్మవరం మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పరిసె సుధాకర్ విజయం సాధించడంతో తెలుగుదేశం కూటమి శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ చైర్మన్ అభ్యర్థితో పాటు కూటమి తరపున విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రాజకీయంగా కీలక పరిణామం... ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు స్థానిక రాజకీయాల్లో తెలుగుదేశం కూటమికి బలమైన ఆధిక్యాన్ని సూచిస్తున్నాయి. చైర్మన్ అభ్యర్థి సాధించిన భారీ మెజార్టీతో పాటు కూటమి అభ్యర్థుల విజయాలు పట్టణ రాజకీయ సమీకరణాల్లో కీలక మార్పునకు





సంకేతంగా నిలుస్తున్నాయి. ప్రజలు అందించిన ఈ తీర్పుతో మున్సిపల్ పాలనలో కూటమి తన ప్రాధాన్యాన్ని చాటుకుంది.

జడ్పిటిసి ఎంపిటిసి స్థానాలపై ప్రభావం... ధర్మవరం మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కూటమి అభ్యర్థులుప్రభంజనం సృష్టించడంతో ఈ ఫలితాలు నేడు జరిగే 13 ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థుల విజయానికి దోహత పడతాయని కూటమి పార్టీ అభ్యర్థులతో పాటు ఆ పార్టీ శ్రేణులు అంచనాలు వేస్తున్నారు.అధికారపక్షానికిప్రజాస్వామ్యం మద్దతు గానిలుస్తుందనిఆపార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు.

బాలిక కోలుకునేంతవరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం

రాప్తాడు ఘటన నేపథ్యంలో బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో బాలికను పరామర్శించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (అప్స్పీపీసీర్) చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు



అనంతపురం, నవంబర్ 04 మనం బ్యూరో : రాప్తాడు ఘటన నేపథ్యంలో బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను బుధవారం రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (అప్స్పీపీసీర్) చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు చల్లా మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కర్ణాటకలోని బెంగళూరులో ఉన్న మణిపాల్ ఆసుపత్రిలో బాలికను పరామర్శించి, ఆమె ఆరోగ్య పరిస్థితిని చైర్‌పర్సన్, సభ్యులు అడిగి తెలుసుకున్నారు. బాలికకు అందుతున్న వైద్య చికిత్సను సమీక్షించి, ఆమె సంరక్షణ, భద్రత మరియు పునరావాసం కోసం అవసరమైన సహాయ సహకారాల గురించి చైర్‌పర్సన్, సభ్యులు ఆరాతీసి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (అప్స్పీపీసీర్) చైర్‌పర్సన్ వేటుకూరి ఏవిఎస్.సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ బాలికకు తాము అండగా ఉంటామని, బాలిక కోలుకునే వరకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పించారు. బాలికకు అవసరమైన అన్ని రకాల సహాయసహకారాలు అందేలాచూడటానికి,సంబంధిత అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటారన్నారు. ఈ సందర్భంగా బాలిక తల్లిదండ్రులను ఓదార్చి వారు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిసిపిఓ మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తాం

– మంత్రి పి. నారాయణ హామీ.. నూతన చైర్మన్, కౌన్సిలర్లకు అభినందనలు



పెనుకొండ నవంబర్ 4 మనం న్యూస్ : పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం తరఫునఅన్ని విధాలాసహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ హామీ ఇచ్చారు. బుధవారం పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి పి. నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి సవితమ్మ ఘన స్వాగతం పలికారు.ఇటీవల జరిగిన పెనుకొండ మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడంపై నూతన మున్సిపల్ చైర్మన్ త్రివేంద్ర నాయుడుతో పాటు కౌన్సిలర్లను మంత్రినారాయణఅభినందించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతి వార్డులో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రజలకుఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. పెనుకొండ మున్సిపాలిటీని అభివృద్ధి





పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి సవితమ్మతో కలిసి రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలు, ఎన్నికల కార్యాచరణపైసమాలోచనలుజరిపారు.ఈ కార్యక్రమంలోనియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు, ఎన్నికల పరిశీలకులు సోమశెట్టి వెంకటేశ్వర్లు, పెనుకొండ మున్సిపల్ చైర్మన్ త్రివేంద్ర నాయుడు, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తుఫాను సహాయక చర్యల్లో ధర్మవరం ఏఈ నాగభూషణకు ప్రత్యేక అభినందనలు

అమలాపురంలో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో విశేష సేవలు



ధర్మవరం నవంబర్ 4,మనంన్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాఅమలాపురం ప్రాంతంలో తుఫాను ప్రభావంతోదెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించే పనుల్లో ధర్మవరం పట్టణ విద్యుత్ శాఖ ఏఈ నాగభూషణ, విద్యుత్ సిబ్బంది విశేష సేవలందించారు.తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్లు, ఇతర విద్యుత్ పరికరాలకు మరమ్మతులు చేపట్టి, ప్రజలకువిద్యుత్‌సరఫరాను పునరుద్ధరించేందుకు సిబ్బంది అహర్నిశలు కృషి చేశారు.సొంత ప్రాంతాన్ని విడిచి, ఇతర జిల్లాలో తుఫాను బాధిత ప్రజలకు విద్యుత్ సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన ధర్మవరం పట్టణ విద్యుత్ శాఖ ఏఈ నాగభూషణ, ఆయనతో పాటు సేవలందించిన విద్యుత్ సిబ్బందిని పలువురు అభినందించారు.

ఎన్నికల కమిషన్ నిబంధన మేరకే విధులు నిర్వర్తించండి

- పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 04 మనంన్యూస్ : రేపటి రోజున గురువారం జిల్లా వ్యాప్తంగా 2వ సాధారణ ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి -2026 ఎన్నికల సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులను సమర్థవంతంగా పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. బుధవారం ఉరవకొండ, వజ్రకరూర్, కూడేరు మండలాలలో ఆయా ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ (ఎలక్షన్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్) కేంద్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల సామాగ్రి కంపెనీ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించి అధికారులకు తగు సూచనలను ఆదేశాలను జారీ చేశారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే విధులు నిర్వర్తించాలని ఎట్టి పరిస్థితుల్లో లోటు పాట్లకు తావు ఇవ్వకూడదని సూచించారు. రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, జడ్పిటిసి మరియు ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో సమన్వయంతో ఆయా పనులను పూర్తి చేయాలన్నారు. నేడు ఎన్నికల సామాగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు జాగ్రత్తగా తరలించు కోవాలని అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ఎటు వంటి ఇబ్బందు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటింగ్ సమయానికల్లా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కోరారు. పోలింగ్ నిర్ణీత సమయానికే ప్రారంభించాలని దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు నేటి సాయంత్రం కల్లా పూర్తి చేసుకోవాలని అలాగే కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను మరియు శాంతి భద్రత పరిరక్షణకు పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని



జాయింట్‌కలెక్టర్ సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. ఓటింగ్‌ప్రక్రియ ముగిసే వరకువిధులను నిర్వర్తించే వారందరూ ఎలా ంటి నిర్లక్ష్యం అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతా యుతంగా , పారదర్శకంగా విధులు నిర్వర్తించి సమర్థవ ంతంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలనిజాయింట్ కలెక్టర్‌సివిష్ణుచరణ్ సూచించారు.ఈ కార్యక్రమంలోసంబంధితఆర్వోలు,ఎంపీడీవోలు, తాసిల్దార్‌లు అరుణ , జయశ్రీ, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు కూడేరు ఆర్.ఓ. జుబేదాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సామాగ్రి పంపిణీ

13 ఎంపీటీసీ, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికల ఏర్పాట్లు పూర్తి..



ధర్మవరం నవంబర్ 4 మనం న్యూస్ : ధర్మవరం మండల వ్యాప్తంగా 13 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి గురువారం నిర్వహించనున్న ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీనాయక్, ఎంపీడీవో వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ధర్మవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల విధులు నిర్వహించనున్న ఈవోలు, ఏపీవోలు, ఇతర సిబ్బందికి ఎన్నికల సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం పోలీసు బందోబస్తు మధ్య ఆయా గ్రామాల్లోని ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికల సామగ్రిని తరలించారు.ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి పరిశీలించి, ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ధర్మవరం డీఎస్పీ రాజు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు.



రెండోసారి కౌన్సిల్‌లో అడుగుపెట్టనున్న ఐదుగురు మహిళా ప్రజాప్రతినిధులు

– యర్రగుంట భాగ్యలక్ష్మికి గతంలో పలు కీలక పదవులు..

మరోసారి ప్రజాసేవకు సిద్ధం



ధర్మవరం నవంబర్ 4 మనంన్యూస్ : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రెండోసారి ప్రజాతీర్పుఅభ్యర్థులకు కల్పించారు.యర్రగుంట భాగ్య లక్ష్మి గతంలో కౌన్సిలర్‌గా, మున్సిపల్ చైర్‌పర్సన్‌గా, వైస్ చైర్మన్‌గా పలు కీలక బాధ్యతలునిర్వహించారు. అదేవిధంగాఒకటో వార్డుకౌన్సిలర్ చెలిమి రామ కృష్ణమ్మతోపాటు కత్తే ఆదిలక్ష్మి, లాలే నాయక్, మాధవి మహేశ్వరి రెండోసారి కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు.గతంలోకౌన్సిలర్లుగాపనిచేసిన అనుభవంతో వీర ంతామరోసారిమున్సిపల్ కౌన్సిల్‌లోఅడుగుపెట్టనున్నారు.రెండోసారి ప్రజాప్రతి నిధులుగాబాధ్యతలు చేపట్టనున్న వీరుతమ తమవార్డుల్లోనెలకొన్న సమస్యలను కౌన్సిల్‌దృష్టికి తీసుకెళ్లి,ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నారు.

తన జీవితం ప్రజా సేవకే అంకితం



అమరాపురం, నవంబర్ 04 మనంన్యూస్: తన జీవితశే ప్రజా సేవకే అంకితమని అమరా పురం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జడ్పీ టీసీ అభ్యర్థి, వైసీపీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాయలసీమ ఎత్తిపోతల పథకం టాస్క్ ఫోర్స్ జిల్లా కో ఆర్డినేటర్ హలుకూరు కాంతరాజు తెలిపారు. బుధవారం తన నివాసం ఎవరణంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి అన్నివిదాలుగా కుంట బడి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం భూమి పూజలు చేసారు తప్పా నిర్మాణం పనులు ప్రారంభం గాలికి వదిలేసారన్నారు. అదే విదంగా హంద్రీ నీవా కాలువ ద్వారా అమరా పురంచెరువును కృష్ణ జలాలు నిశీపు ముతామని గొప్పలు చెప్పారు కానీ ఆది ఆచరణలో సాధ్యం చేయలేక పోయారని ఆయన ధ్వజమెత్తారు.హంగు ఆర్భాటలకు పరిమితమైన ఎమ్మెల్యే, టిడిపి నాయకులకు చెక్ పెట్టాలంటే ఈ ఎన్నికల్లో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్తిగా పోటీ చేస్తున్న తనకు, 15మంది ఎంపీటీసీ సభ్యుల ఫ్యాన్ గుర్తుకు తమ అమూల్యమైనా ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కాంతరాజు ప్రజ లకు తన రెండు చేతులు జోడించి నమస్కరిస్తూ ప్రజలను అభ్యర్థిచారు. ఈ ఎన్నికల్లో తనను ప్రతి ఒక్కరుకూడారాజకీయ పార్టీలకతీతంగా ఆదరించి, నిండు మనసుతో ఆదరించి శ్రీ సత్య సాయి జిల్లా



పరిషత్ లో తన రాజకీయ ప్రస్థానం తొలి అడుగు పెట్టేందుకుపెద్దమనసుతో అవకాశం కల్పించాల్సి ందిగా వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి హలుకూరు కాంతరాజు అన్ని వర్గాల ప్రజలను అభ్యర్థించారు.

నన్ను ఆదరించి అఖండ మెజార్తితో గెలిపించండి

– మడకశిర మండలం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప

మడకశిర, నవంబర్ 04,మనంన్యూస్: నేడు గురువారంజరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో భాగంగా తాను కూటమి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటును వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాల్సిందిగా జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప కోరారు. బుధవారంఆయనమాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు దీవెనలతో,మంత్రి నారాలోకేష్ బాబు ఆశీస్సులతో, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల ప్రత్యేక కృషితో మడకశిర మండలం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండుమల చంద్రప్ప అను నన్ను,మండలంలోని 17మంది ఎంపీటీసీల సైకిల్ గుర్తుకు తమ విలువైన ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపిచాల్సిందిగా ఆయన ఓటర్ల దేవుళ్ళకు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులు, మీడియా సోదరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వశే అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీల ఆధ్వర్యంలో మడకశిర ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతున్న విషయం తెల్సిందేనన్నారు. ఈ ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థి పోటీ చేస్తున్న నన్ను, 17మంది ఎంపీటీసీల సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి కాండ మెజార్టీ గెలిపించాలసిందిగా గుండుమల చంద్రప్ప తన రెండు చేతులు జోడించి ప్రజలకు నమస్కరిసిస్తూ ఆయన అన్ని వర్గాల ప్రజను అభ్యర్థించారు.



ఏదిఏమైనను మడకశిర మండలం కూటమి జడ్పీటీసీ అభ్యర్థి గుండుమల చంద్రప్ప అఖండ మెజార్టీతో ఘన విజయం సాధించడ ఖాయమని మండల ప్రజలు చర్చించు కోవడం కన్పించింది.

పోలింగ్ రోజున ప్రతిఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాలి

▪ ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలి ▪ అమరాపురం ఎస్ఐ వలీ బాషా

అమరాపురం, నవంబర్ 04,మనంన్యూస్: నేడు మండలంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నిబంధ నలను ప్రతి ఒక్కరు పాటిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాల్సిందిగా అమరాపురం ఎస్ఐ ఎస్. వలీ బాషా తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలశేలో 144 సెక్షన్, 30 యాక్ట్,ఎంసీసీ అమలులో ఉన్నందున ఎక్కడకూడా గుంపులుగా జనాలు గుమిగూడరాదన్నారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు మినహా ఇతరులు 100మీటర్లు పరిదికి రాకూడదన్నారు.పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో రాజకీయ పార్టీలకు చెశే దినవారు ఓటర్లకుస్లప్స్ఇవ్వడం నిషేదిశేచడ మైందన్నారు. ఓటు వేసిన వెంటనే ఓటర్లు తమ తమ నివాసా లకు వెళ్లాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థు లకు, చీప్ ఎజెంట్లుకు మాత్రమే నిబంధనలు మేరకు పోలింగ్ స్టేషన్ లోకి ప్రవేశంనకు అను మతిం చడం జరుగుతుం దన్నారు. వారుకూడా ఒకేసారి ఒకరు మాత్రమే వచ్చి అవసరమైన పరిశీలన తర్వాత అక్కడి నుండి వెళ్లి పోవాల న్నారు.పోలింగ్ స్టేషన్ లోకి ఓటరు ఎవరుకూడా మొబైల్ ఫోన్ తీసుకుని రాకూడ దన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ పరిసరాలలో ప్రచారం చేయకూడదన్నారు.పార్టీకి చెందిన గుర్తులు, కండువాలనుప్రదర్శించడం పూర్తిగా నిషేదించడ మైనాదన్నారు.సాయంత్ర 5గంటలు వరకు మాత్ర మే ఓటర్లను తమ ఓటు వేసేందుకు అనుమతి చం



డం జరుగుతుందన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్య ర్థులు, నాయకులు, ఓటర్లు పోలింగ్ నిబంధనలను తుచా తప్పకుండా ఎన్నికల అధికారులకు, పోలీసులకు తమ వంతు బాధ్యతగా సహకరిం చాల్సిందిగా ఎస్ఐ వలీ బాషా కోరారు.

ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నాయి

వనరులతో కూడిన సదుపాయాలు ఉన్నాయా అవసరమైన సిబ్బందిని సమకూర్చారా.. వివరాలు అడిగి తెలుసుకున్న ఏపీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ



అనంతపురం, కలెక్టరేట్ మనం న్యూస్ : అమరావతిలోని ఏపీ ఎలక్షన్ కమిషన్ కార్యాలయం నుంచి బుధవారం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లు, ఎస్పీలు, ఇతర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్షన్ కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ (రిటైర్డ్) సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ పి.జగదీష్, డిఆర్ఓ ఏ.మలోల, పాల్గొన్నారు.



నేడు ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు...

గార్లదిన్నె మండలంలో రెండో సాధారణ పరిషత్ ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం...

- 55 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా.. మండలంలో 46,160 మంది ఓటర్లు
- ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు



గార్లదిన్నె నవంబర్ 4 మనం న్యూస్ : మండలంలో రెండో సాధారణ పరిషత్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు.ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మంజుల, ఇన్‌చార్జి ఎంపీడీవో బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ గార్లదిన్నె మండలంలో మొత్తం 46,160 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మండలవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 55 పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లో జరిగే ప్రతి కార్యక్రమాన్ని సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించేలా సాంకేతిక ఏర్పాట్లు చేశారు. ఈ కెమెరాలను ఎస్సీ సీ లాగిన్‌కు అనుసంధానం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మరోవైపు ఎన్నికల నేపథ్యంలో పోలీస్ శాఖ కూడా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. సీఐ రాగిరి రామయ్య, ఎస్ఐ గౌస్ మహమ్మద్ బాషా ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహణకు సిద్ధమయ్యారు. పోలింగ్



కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపట్టారు. అధికార యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

35 ఏళ్ల కోటను బద్దలు కొట్టిన జనసేన శ్యామల



అనంతపురం, నవంబర్ 04, మనంన్యూస్ : అనంతపురం నగర పాలక సంస్థ 12వ డివిజన్ కార్పొరేటర్‌గా జనసేన పార్టీకి శ్యామల అద్భుతమైన మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు సింగరాయని చైతన్య క్రిష్ణ మాట్లాడుతూ.. 12వ డివిజన్ నందు 35 ఏళ్ల కోటను బద్దలు కొట్టి అద్భుతమైన మెజారిటీతో మా అమ్మ శ్యామల గెలుపొందారన్నారు. 12వ డివిజన్ అభివృద్ధి మా లక్ష్యం, అందరినీ కలుపుకొని డివిజన్ అభివృద్ధి కొరకు ముందుకెళ్తానని తెలియజేశారు. ఈ గొప్ప విజయానికి కారణమైన 12వ డివిజన్ ప్రజలకు, మిత్ర బృందానికి, జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్‌కి,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కి, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకి ఎన్డీఏ కూటమి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఓటర్లకు పంపిణీ చేసేందుకు తరలిస్తున్న 300 చీరలు, రూ.50,200 నగదు స్వాధీనం

– ముగ్గురు వ్యక్తులతో పాటు అభ్యర్థి భర్త అరెస్టు.. మూడు ద్విచక్ర వాహనాలు సీజ్



బొమ్మనహాళ్, నవంబరు 4 మనం న్యూస్ : ఎన్నికల వేళ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు చీరలు, నగదు పంపిణీ చేయడం చట్టరీత్యా నేరమని బొమ్మనహాళ్ మండల ఎస్సై నభీ రసూల్ తెలిపారు. మండలంలోని సిద్ధరాంపురం గ్రామ శివార్లలో ఫ్లయింగ్ స్క్వాడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించి భారీగా చీరలు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.బళ్లారి నుంచి కురువల్లి గ్రామానికి ఓటర్లకు పంపిణీ చేసేందుకు చీరలను తరలిస్తున్నారన్న సమాచారంతో బొమ్మనహాళ్ ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్సై నభీ రసూల్‌ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 300 చీరలు, రూ.50,200 నగదుతో పాటు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనంచేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న చీరల విలువ సుమారు రూ.1.20 లక్షలుగా అంచనా వేశారు.ఈ ఘటనలో కురువల్లి గ్రామానికి చెందిన వన్నూర్ అజయ్, పరశురాం, సిద్ధరాంపురం గ్రామానికి చెందిన చిన్న ఆంజ నేయులతో పాటు వైకాపా ఎంపీటీసీ అభ్యర్థి గౌరమ్మ భర్త హరికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సైతెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికలుప్రశాంతంగా,పారదర్శకంగాజరిగేం దుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

నేడు ఒక జడ్పిటిసి 15 ఎంపీటీసీ స్థానాలకు నేడే పోలింగ్..



గుడిబండ. నవంబర్ 4 మనంన్యూస్ : మండల వ్యాప్తంగా ఉన్న 15 ఎంపీటీసీ స్థానాలకు ఒక జడ్పిటిసి స్థానానికి నేడు పోలింగ్ జరగనున్నట్లు ఎన్నికల.అధికారి జయకుమార్ బాబు సహాయ అధికారి.కేశవరెడ్డి తెలిపారు 15 ఎంపీటీసీ స్థానాల్లోనూ 52 పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసినట్లు. ఓటర్లు ఆయా పంచాయతీలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్‌లో తమ తమ ఓట్లను వినియోగించుకోవాలని వారు కోరారు.

ఎన్నికల కేంద్రాల వద్ద వనరులపై ఆరా తీసిన సీఈవో

– రాప్తాడు, జేఎన్టీయూ , గార్లదిన్నె పంపిణీ కేంద్రాల్లో అన్ని వసతులు పరిశీలించిన జడ్పీ సీఈఓ



అనంతపురం, కలెక్టరేట్ నవంబర్ 04 మనంన్యూస్ : 2వ సాధారణ ఎంపీటీసీ / జడ్పీటీసీ ఎన్నికలు – 2026 సందర్భంగా అనంతపురం జిల్లాలో ఏర్పాటుచేసిన మూడు పంపిణీ కేంద్రాలను బుధవారం జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి పరిశీలించారు. బుధవారం ఉదయం – రాప్తాడు మండల పంపిణీ కేంద్రం (రిటర్నింగ్ అధికారి కార్యాలయం) ను అనంతరం జేఎన్టీయూ పంపిణీ కేంద్రం, ఉప్పరపల్లి, మరియు గార్లదిన్నె మండలంలోని పంపిణీ కేంద్రంను సీఈఓ పరిశీలించి, పలు వివరాలు ఆరా తీశారు. పంపిణీ కేంద్రాల పరిస్థితి : మూడు కేంద్రాల్లోనూ వేసిన విశాలమైన షామియానాలు, కుర్చీలు, టేబుల్స్, బారికేడ్లు, లౌడ్ స్పీకర్, తాగునీటి కౌంటర్లు, విద్యుత్, సీసీటీవీ, పోలీసు బందోబస్తు అన్నీ ఒకే తరహాలో ప్రభావవంతంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్నికల సామగ్రి : సీల్ చేసి సిద్ధంగా ఉంచిన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, ఓటర్ల జాబితాలు, స్టాంపులు, ఇంకు, కవర్లు, స్టేషనరీ కిట్లు అన్నీ లెక్కించి పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి సంపూర్ణ సామగ్రి అందేలా చూడాలని, రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు.భోజనం, వసతి, సంక్షేమ సౌకర్యాలు : పోలింగ్ సిబ్బందికి భోజనం, టీ, చల్లని తాగునీరు నిరంతరం అందుబాటులో ఉంచాలని, రాత్రి బస చేసే వారికి వసతి, దుప్పట్లు, ఫ్యాన్లు, మహిళా సిబ్బందికి ప్రత్యేక వసతి, మరుగుదొడ్లు, వైద్య సహాయం (మెడికల్ కిట్) అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. “ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి ఎటువంటి అసౌకర్యం కలగకూడదు”అనిసూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటిస్తూ.. అందరూ సహకరించాలి

రెవెన్యూ, పోలీస్ శాఖా అధికారులు విజ్ఞప్తి

చిలమత్తూరు, నవంబర్ 04,మనంన్యూస్ : మండల పరిధిలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ సహకరించాలని తహసీల్దార్ లక్ష్మీ నారాయణ, ఎస్సై శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పోలీస్ యాక్ట్ 30,144సెక్షన్ అమలులోఉందనిహెచ్చరించారు. ఎన్నికల సందర్భంగాశాంతిభద్రతలకు విఘాతంకలిగించేచర్యలకుఎవరు పాల్పడినాఉపేక్షి ంచేది లేదని తెలిపారు.ఎన్నికల నిబంధనలకువిరుద్ధంగాసభలు, సమావేశాలు, ర్యాలీలునిర్వహించరాదని, గుంపులుగాఎక్కడఉండకూడదని తెలిపారు. నిబంధనలనుఉల్లంఘించిన వారిపైచట్టప్రకారంచర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఎన్నికలుప్రశాంతంగా, పారదర్శకంగాజరిగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలనాయకులూ ,అభ్యర్థులూ,అధికారులూ సహకరించాలని వారు కోరారు.



పోలింగ్ రోజున ప్రతిఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాలి

- ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు సహకరించాలి
- అగళి ఎస్ఐ రంగడు యాదవ్



అగళి , నవంబర్ 04,మనంన్యూస్: నేడు మండలంలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటిస్తూ ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాల్సిందిగా అగళి ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలశీలో 144 సెక్షన్, 30 యాక్ట్,ఎంసీసీ అమలులో ఉన్నందున ఎక్కడకూడా గుంపులుగా జనాలు గుమిగూడరాదన్నారు.ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు మినహా ఇతరులు 100మీటర్లు పరిధికి రాకూడదన్నారు.పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలలో రాజకీయ పార్టీలకు చెశే దినవారు ఓటర్లకు స్లప్స్ ఇవ్వడం నిషేదిశీచడ మైందన్నారు. ఓటు వేసిన వెంటనే ఓటర్లు తమ తమ నివాసాలకు వెళ్లాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు, చీప్ ఎజెంట్లుకు మాత్రమే నిబంధనలు మేరకు పోలింగ్ స్టేషన్ లోకి ప్రవేశంనకు అనుమతిశీ చడం జరుగుతుందన్నారు.వారుకూడా ఒకేసారి ఒకరు మాత్రమే వచ్చి అవసరమైన పరిశీలనతర్వాత అక్కడి నుండి వెళ్లి పోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ లోకి ఓటరు ఎవరుకూడా మొబైల్ ఫోన్ తీసుకుని రాకూడదన్నారు.పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ పరిసరాలలో ప్రచారం చేయకూడదన్నారు.పార్టీకి చెందిన గుర్తులు, కండువాలను ప్రదర్శించడం పూర్తిగా నిషేదించడమైనాదన్నారు. సాయంత్ర 5గంటలు వరకు మాత్రమే ఓటర్లను తమ ఓటు వేసేందుకు అనుమతిచశీడం జరుగుతుందన్నారు. కావున అన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, నాయకులు, ఓటర్లు పోలింగ్ నిబంధనలనుతుచాతప్పకుండా ఎన్నికల అధికారులకు,పోలీసులకు తమ వంతుబాధ్యతగా సహకరించాల్సిందిగా ఎస్ఐ రంగడు యాదవ్ కోరారు.

ధర్మవరం పురపాలికపై కూటమి ప్రభంజనం

▪ 48 వార్డుల్లో 41 స్థానాలు కైవసం.. వైకాపాకు సింగిల్ డిజిట్ ▪ చైర్మన్ పీఠం టీడీపీ వశం.. కౌన్సిల్‌లోనూ కూటమి స్పష్టమైన ఆధిక్యం



ధర్మవరం నవంబర్ 4 మనంన్యూస్ : ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ప్రభంజనం సృష్టించింది. మొత్తం 48 వార్డులకు జరిగిన ఎన్నికల్లో కూటమి 41 స్థానాలను కైవసం చేసుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం ఏడు వార్డులకే పరిమితమైంది. చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన టీడీపీకి చెందిన పరిసె సుధాకర్ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో పురపాలక పీఠం కూటమివశమైంది. మంగళవారం పట్టణంలోని బీఎస్సార్‌పాఠశాలలోఎన్నికలరిటర్నింగ్‌అధికారి వెంకట రమణఆధ్వర్యంలో ఓట్లులెక్కింపుచేపట్టారు.ఫలితాలు వెల్లడి కావడంతో కూటమి శ్రేణుల్లో సంబరాలు వెల్లివిరిశాయి.

కౌన్సిల్‌లో కూటమిదే పైచేయి... ధర్మవరం మున్సిపాలిటీలోని 48 వార్డులకు జరిగిన ఎన్నికల్లో 82,631 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ 29 వార్డుల్లో విజయం సాధించగా.. భారతీయ జనతా పార్టీ ఏడు, జనసేన పార్టీ నాలుగు స్థానాలను దక్కించుకున్నాయి. ఒక వార్డులో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించారు.మరోవైపు వైకాపా ఏడు వార్డులకే పరిమితమైంది. దీంతో పురపాలక కౌన్సిల్‌లో కూటమికి స్పష్టమైన మెజార్టీ లభించింది. చైర్మన్ స్థానంతో పాటు అత్యధిక వార్డులను కైవసం చేసుకోవడం ద్వారా పట్టణ రాజకీయాల్లో కూటమి తన పట్టును నిరూపించుకుంది.

ప్రజా తీర్పుతో కూటమికి బలం.... చైర్మన్ అభ్యర్థి పరిసె సుధాకర్ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో పాటు కూటమి అభ్యర్థులు అత్యధిక వార్డుల్లో గెలుపొందడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. పట్టణ ఓటర్లు కూటమికి అనుకూలంగా స్పష్టమైన తీర్పునిచ్చినట్లు ఫలితాలు వెల్లడిస్తున్నాయి.కౌన్సిల్‌లో కూటమి బలం పెరగడంతో మున్సిపల్ పాలనలో కీలక నిర్ణయాలు తీసుకునేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారంపై కొత్త పాలకవర్గం ఎలా ముందుకు సాగుతుందన్నది ఆసక్తికరంగా మారింది.

వార్డుల వారీగా విజేతలు... ధర్మవరం మున్సిపాలిటీలో విజయం సాధించిన అభ్యర్థులు వీరే :

వార్డులు – విజేతలు.– పార్టీలు 1వ వార్డు –చెలిమి రామ ప్రసన్న (వైసీపీ) 2వ వార్డు – రాజ్ కుమార్ నాయుడు (టీడీపీ) 3వ వార్డు – పెన్నం గోపీ (వైసీపీ) 4వ వార్డు – మేషల లోకేష్ (టీడీపీ) 5వ వార్డు – భాదర్ పతి (వైసీపీ) 6వ వార్డు – లాలి నాయక్ (వైసీపీ) 7వ వార్డు – పత్తిబారు ప్రకాష్ (టీడీపీ) 8వ వార్డు – పల్లపు పెదరెడ్డి (టీడీపీ) 9వ వార్డు – వెలుమల తులసీనాథ్ (టీడీపీ) 10వ వార్డు – గుద్దటి శివప్రసాద్ (టీడీపీ) 11వ వార్డు – బుటూరు వెంకటేష్ (టీడీపీ) 12వ వార్డు – చినస్వామి రమేష్ (వైసీపీ) 13వ వార్డు – హైదర్‌బాద్ సుబ్బూర్ ఫాత్ (టీడీపీ) 14వ వార్డు – హాప్ ముస్తారి (టీడీపీ)15వ వార్డు – పొసిన చెన్నమ్మ (టీడీపీ) 16వ వార్డు – కృష్ణపురం రమణయ్య తేజం (టీడీపీ) 17వ వార్డు – సాతే చిన్న పోతులయ్య (టీడీపీ) 18వ వార్డు – పచ్చం కృష్ణ (టీడీపీ) 19వ వార్డు – గుండా పద్మావతి (టీడీపీ) 20వ వార్డు – అచ్యుత మంజుల (టీడీపీ) 21వ వార్డు – కత్తుల సునీత (టీడీపీ) 22వ వార్డు – ఉదరపాల నీలాయుడు (టీడీపీ) 23వ వార్డు – గట్టె శ్రీనివాసులు (టీడీపీ) 24వ వార్డు – కట్టె ఆదిలక్ష్మి (వైసీపీ) 25వ వార్డు – ఎల్ లక్ష్మీ సుధా (జనసేన)26వ వార్డు – వై విజయలక్ష్మి (జనసేన) 27వ వార్డు – త్రైలం పురుషోత్తం గౌడ్ (టీడీపీ) 28వ వార్డు – మాధవరెడ్డి (టీడీపీ) 29వ వార్డు – భీమసేని ప్రసాద్ నాయుడు (టీడీపీ) 30వ వార్డు – లోపుడ శ్యామల (టీడీపీ) 31వ వార్డు – చీముల రాజేశ్వరి (టీడీపీ) 32వ వార్డు – గట్టు ప్రమీల (టీడీపీ) 33వ వార్డు – ఫూలకుంట్ల సరస్వతి (టీడీపీ) 34వ వార్డు – కణం జయమ్మ (జనసేన) 35వ వార్డు – డోలా రాజారెడ్డి (టీడీపీ) 36వ వార్డు – బొస్తు సుకన్య (టీడీపీ) 37వ వార్డు – తులారి చంద్రబాబు నాయక్ (టీడీపీ) 38వ వార్డు – కల్లేసి రాజు (టీడీపీ) 39వ వార్డు – కొటిరెడ్డి రాజారెడ్డి (జనసేన) 40వ వార్డు – కొత్తపేట ఆది (టీడీపీ) 41వ వార్డు – వై భాగ్యలక్ష్మి (వైసీపీ) 42వ వార్డు – ముత్తుకూరు బీబీ (టీడీపీ) 43వ వార్డు – చింతాలక్ష్మీనారాయణ (స్వతంత్ర) 44వ వార్డు – మాదన మహేశ్వరి (టీడీపీ) 45వ వార్డు – జింక రామమ్మ (టీడీపీ) 46వ వార్డు – జింకా భారతి (టీడీపీ)47వ వార్డు – కేతె ఉష (టీడీపీ) 48వ వార్డు – బండారు శ్రీదేవి (టీడీపీ) మున్సిపాలిటీలో విజయం సాధించిన అభ్యర్థులకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలుపుతున్నారు.



ఏకగ్రీవాల జోరు.. 20 ఎంపీటీసీ స్థానాలు కైవసం!

- ఐదు మండలాల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులు.. 13 స్థానాల్లో టీడీపీ, ఒక స్థానంలో బీజేపీ అభ్యర్థి విజయం

- రామగిరి మండలంలో అత్యధికంగా ఏడు స్థానాలు ఏకగ్రీవం

పుట్టపర్తి నవంబర్ 4 మనం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లాలో ఎంపీటీసీ స్థానాల ఏకగ్రీవ ఎన్నికలు నమోదయ్యాయి. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించిన అధికారిక వివరాల ప్రకారం ఐదు మండలాల పరిధిలో మొత్తం 20 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారి ప్రకటించిన వివరాల మేరకు రామగిరి మండలంలో అత్యధికంగా ఏడు ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కాగా, చిలమత్తూరు మండలంలో ఒకటి, సీకే పల్లి మండలంలో ఐదు, కనగానపల్లి మండలంలో మూడు, బత్తలపల్లి మండలంలో నాలుగు స్థానాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. మొత్తం 20 ఏకగ్రీవ స్థానాల్లో 19 స్థానాలను తెలుగుదేశంపార్టీ అభ్యర్థులుదక్కించుకోగా,బత్తలపల్లి మండలంలోని డి.చెర్లోపల్లి ఎంపీటీసీ స్థానంలో బీజేపీ అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన ప్రకటనలో స్పష్టమైంది.ఐదు మండలాల్లో ఏకగ్రీవ ఎన్నికలతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగారామగిరి మండలంలో ఏడు స్థానాలు ఏకగ్రీవం కావడం విశేషంగా నిలిచింది.ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించి వెల్లడించిన ఈ అధికారిక వివరాలు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో కీలకంగా మారాయి.

ఖాకిల చెర నుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

- డిఆర్ఓకు మాజీ మంత్రి శైలు ఫిర్యాదు - పారదర్శక ఎన్నికలకు సహకరించాలని విన్నపం



బుక్కరాయసముద్రం నవంబర్ 4, మనంన్యూస్: శింగనమలలో ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ ఏకంగా మాజీ మంత్రి కొందరు పోలీసులు వ్యవహార తీరుపై డిఆర్ఓ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శింగనమల నియోజక వర్గంలో పోలీసుల వ్యవహారశైలిపై మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ రంగయ్యతో కలిసి డీఆర్ఓను కలిసి వినతిపత్రం అందజేశారు.గ్రామాల్లో తమ పార్టీ నాయకులు, అభ్యర్థులను కొంతమంది పోలీసు అధికారులు బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో పోలీసుల వ్యవహారశైలిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ఈ విషయంలో అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల కారణంగా ప్రజలకు, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.అలాగే పోలీస్ స్టేషన్లు, పోలింగ్ బూత్‌లు, స్ట్రాంగ్ రూములకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను భద్రపరచాలని డిమాండ్‌చేశారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరిఉండేలాసంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డీఆర్వోను కోరారు.



దోపిడీదారులు, కబ్జాకోరుల నుంచి నగరాన్ని కాపాడతాం

- ఇది అనంత ప్రజల విజయం
- అనంతపురం కార్పొరేషన్‌లో వైసీపీ విజయంపై జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందన
- ఎన్నికల్లో తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు
- గెలుపొందిన మేయర్, కార్పొరేటర్లకు అభినందనలు
- దోపిడీదారులు, కబ్జాకోరుల నుంచి నగరాన్ని కాపాడుతాం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు ప్రత్యేక కార్యాచరణ : రమేష్‌గౌడ్
- ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరఅభివృద్ధికి సహకరించాలి



అనంతపురం, నవంబర్ 04 మనం బ్యూరో :
అనంతపురం మునిసిపల్ కార్పొరేషన్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంపై వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పందించారు. ఈ విజయాన్ని అనంతపురం ప్రజలకు అంకితం ఇస్తున్నట్లు చెప్పారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్‌గా గెలుపొందిన రమేష్‌గౌడ్‌తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ "అనంతపురం నగర మేయర్ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి రమేష్‌గౌడ్‌కు విజయాన్ని సమకూర్చిన ప్రజలకు ధన్యవాదాలు. ఇది ప్రజా విజయం. ఈ గెలుపు వెనుక వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాలు, వామపక్ష పార్టీలు, మేధావులు అందరూ ఉన్నారు. వాళ్లందరికీ ధన్యవాదాలు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తల మీద అధికార పార్టీ వాళ్లు అనేక కుట్రలు చేశారు. ప్రలోభాలకు ప్రయత్నించారు. అవన్నీ తట్టుకుని అదరకుండా.. బెదరకుండా పార్టీ శ్రేణులు ముందుకు సాగారు. వైసీపీ గెలుపే లక్ష్యంగా పని చేశారు. అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా" అని తెలిపారు.

కాపలాదారులుగా ఉంటాం :కూటమి ప్రభుత్వం వచ్చాక అనంతపురంలోప్రశాంతతకరువైందని అనంత వెంకట రామిరెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో అనేక భూదందాలు, దోపిడీలు, దౌర్జన్యాలు పెరిగిపోయా యన్నారు. అధికార పార్టీ నేతల అవినీతి పెరిగిపోయిం దని చెప్పారు. ఎన్నికల సమయంలో ఈ నగరాన్ని ప్రశాంతంగా ఉంచుతాం... అవినీతి పరులు, దౌర్జన్యకా రుల నుంచి కాపాడుతాం అని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. తమను నమ్మి గెలిపించిన ప్రజలకు కాపలాదా రులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా మేయర్, కార్పొరేటర్లు పని చేస్తారని తెలిపారు. నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

గెలిచిన అనంతపురం ఆత్మగౌరవం...అనంతపురం ఆత్మగౌరవానికి, ఢిల్లీ అహంకారానికి మధ్య ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో ప్రజలు అనంతపురం ఆత్మగౌరవాన్ని గెలిపించారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికలను జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిష్పక్షపాతంగా జరిపించారని.. వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ప్రజాభిప్రా యాన్ని తెలుసుకోవాలన్నారు. నామినేషన్ల నుంచి ప్రచారం, పోలింగ్ వరకు జరిగిన ప్రతి ఘటననూ ప్రజలు నిశితంగా గమనించారని తెలిపారు. ఈ రోజు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం ఫలితాలే వచ్చేవని అన్నారు. తాడిపత్రి వంటి ప్రాంతంలో కౌన్సిలర్ అభ్యర్థులతో విత్ డ్రాలు చేయించినా.. ఏజెంట్లను కట్టడి చేసినా వైసీపీ సానుకూల ఓట్లను సాధించినట్లు చెప్పారు. మొత్తం 59 వేల ఓట్లు పోల్ అయితే తాము ప్రచారం చేయకపోయినా 16400 ఓట్లు పడిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక్కడ సజావుగా ఎన్నిక జరిగి ఉంటే ఫలితం వేరే విధంగా ఉండేదని తెలిపారు. కూటమి పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయనితెలిపారు.అనంతపురం నగరంలో మేయర్‌తో పాటు గెలిచినఅన్ని పార్టీలకార్పొరేటర్లు కలిసి కట్టుగాపని చేసినగర అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోండి: జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కోరారు. అధికార పార్టీ గూండాలు దాడులు చేస్తారని భయపడొద్దని అన్నారు. మీకు నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు. జిల్లా అంతా ఎన్నికలు సజావుగా సాగేలా చూడాలని అధికార యంత్రాంగాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ బూత్‌ల వద్ద అలజడులు లేకుండా చూడాలని కోరారు.

ప్రజాభిప్రాయాన్ని గౌరవించి అభివృద్ధికి సహకరించండి: అనంతపురం ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని మేయర్‌గా గెలిచిన రమేష్‌గౌడ్ కోరారు. అనంతపురం కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి జరిగిన ఎన్నికలకు, ఈ ఎన్నికకు తేడా ఉందన్నారు. " ఈ ఎన్నికల్లో నాకు అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, అన్ని విధాలుగా ముందుండి నడిపించిన అనంత కుటుం బానికి, మరీ ముఖ్యంగా వైసీపీ కుటుంబ సభ్యులకు, ఈ అనంతపురం ప్రజలకు, అన్ని వర్గాల వారికి ధన్య వాదాలు. 15 రోజులుగా ఎలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు జరిగాయో తెలుసు. నామినేషన్ల నుంచి పోలింగ్ వరకు భయభ్రాంతులకు గురి చేశారు. అందుకే పోలింగ్ శాతం తగ్గింది. ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎన్నికలు జరిగి ఉంటే 80 శాతం పోలింగ్ జరిగేది. పోలింగ్ రోజు గూండాలు, రౌడీలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనిఆదరించారు.ఈఎన్నికల్లో గెలిచిన, ఓడిన అభ్యర్థులంతా కలిసికట్టుగా ఉండి ప్రజలకు మంచి చేద్దాం. అనంతపురం నగర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్దాం. ఇప్పటి వరకు మాపై కుట్రలు, కుతంత్రాలు చేశారు. అయినా వైసీపీ నిలబడింది. ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి నగర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి. లేనిపక్షంలో భవిష్యత్‌లో పెద్ద స్థాయిలో ప్రజలే గుణపాఠం చెబుతారు. కార్పొరేషన్‌లో ఎలాంటి అవినీతికి తావివ్వం. పోలింగ్ రోజు వైసీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెలగించి అడ్డుకుని నిలిచారు. అందరూ ధన్యవాదాలు" అని రమేష్‌గౌడ్ తెలిపారు.

గుడిబండ కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవమ్మవిజయం ఖాయం

- అఖండ మెజార్టీ సాధన కోసం తనయుడు కెఎన్ పల్లి సురేష్ ముమ్మర ప్రయత్నం





మడకశిర, నవంబర్ 04,మనంన్యూస్:
గుడిబండ మండలం కూటమి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి కెఎన్ పల్లి లక్ష్మీదేవమ్మ విజయం ఖాయమని మండల ప్రజలు చర్చించుకోవడం కన్పించింది. ఈ నేపథ్యంలో అఖండ మెజార్టీ సాధన కోసం ఆమె తనయుడు తెలుగుదేశం పార్టీ రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి కెఎన్ పల్లి సురేష్ తనదైన శైలిలో మండలశీలో విస్తృతంగా ఇంటింటా ప్రచారంను పూర్తి చేసుకుని యావన్మశీది ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేసారు. నేడు గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా గుడిబండ జడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీదేవమ్మ విజయం కోసం కెఎన్ పల్లి సురేష్ తన సతీమణి శ్రీమతితో కలసి సైనికుల్లా ఇంటింటా వెళ్లి ప్రచారం చేస్తూ తమ రెండు చేతులను జోడించి నమస్కరిస్తూ ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకున్నారు. టిడిపి ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు తెలుగుదేశంపార్టీలోనే కొనసాగుతూ అష్ట కష్టాలు పడుతూ, ఆఖరికి వైసీపీ ప్రభుత్వ హయంలో అక్రమ పోలీసు కేసును ఎదుర్కొని పట్టువదలని విక్రమార్కుడిలా టిడిపి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తు పార్టీ అభివృద్ధికోసంఅహర్నిశలు శ్రమిస్తున్న నాకు ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రతి ఒక్కరు దీవించాల్సిందిగా ఇంటింటా వెళ్లి ప్రచారం చేస్తూ సురేష్ అభ్యర్థిశేచారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు దీవెనలతో, మంత్రి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో, ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల ప్రత్యేక కృషితో ఈ ఎన్నికల్లో కెఎన్ పల్లి సురేష్ తన మాతృమూర్తికి టిడిపి జడ్పీటీసీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన విషయం తెల్సిందే. గుడిబండ టిడిపి జడ్పీటీసీ అభ్యర్థి కెఎన్ పల్లి శ్రీమతి లక్ష్మీదేవమ్మతో పాటు 15మంది ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరుతూ గుడిబండ మండలంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కూటమి నాయకులు తదితరులు కలసి విస్తృతంగా ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఏది ఏమైనను మంచికి మారు పేరు, కష్టం అంటే కనికరించే అశీదరివాడు కెఎన్ పల్లి సురేష్ మాతృమూర్తి శ్రీమతి లక్ష్మీదేవమ్మ జడ్పీటీసీగా గెలుపు దాదాపుగా ఖరారు అయినట్లేనని ప్రజలు చర్చించుకోవడం విశేషం.అయినను అఖండ మెజార్టీ సాధన కోసం తనయుడు కెఎన్ పల్లి సురేష్ పాటుపడుతున్న శ్రమ వృథా కాదని ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తుంటే ఇట్టే అర్థమవుతుంది.





ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తు

- ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కువినియోగించుకోవాలి: ఎస్పి నభి రసూల్

బొమ్మనహాల్ నవంబర్ 4 మనంన్యూస్ : మండల పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బొమ్మనహాల్ మండల ఎస్పి నభి రసూల్ తెలిపారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆయన సూచించారు.ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రత లకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడరాదని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరించడం, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామాల్లో పోలీసు సిబ్బందితో నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన చోట అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించి ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు వేసి ప్రశాంతమైన ఎన్నికలకు సహకరించాలని ఎస్పి నభి రసూల్ విజ్ఞప్తి చేశారు.



పోలింగ్ మెటీరియల్ పంపిణీలో వేగం పెంచాలి.. అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన సామగ్రి సకాలంలో చేరాలి.. అధికారులకు ఆర్డీఓ ఆనంద్ కుమార్ ఆదేశం
- పోలింగ్ సిబ్బందికి భోజనం, వసతి సహా అన్ని సౌకర్యాలు.. పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ



గోరంట్ల, నవంబర్ 04: మనం న్యూస్: ఎన్నికల నిర్వహణలో కీలకమైన పోలింగ్ మెటీరియల్ పంపిణీ ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని పెనుకొండ ఆర్డీఓ ఆనంద్ కుమార్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 5వ తేదీన జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. బుధవారం గోరంట్ల ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని ఆర్డీఓ సందర్శించి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి అవసరమైన పోలింగ్ సామగ్రి పంపిణీ, రవాణా, ఇతర సౌకర్యాలపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి అవసరమైన ఎన్నికల సామగ్రి సంపూర్ణంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జోనల్ అధికారులు, రూట్ అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ సంబంధిత పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీని వేగంగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా పంపిణీ కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని స్పష్టం చేశారు.పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాలకు సకాలంలో చేరుకునేలా రవాణా, వసతి, భోజన సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పంపిణీ ప్రక్రియను బుధవారం సాయంత్రంలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి పంపిణీ కేంద్రంలో షామియానాలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించామని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని పేర్కొన్నారు. జోనల్, రూట్ అధికారుల పర్యవేక్షణలో ప్రతి పోలింగ్ బూత్‌కు సంబంధించిన సామగ్రిని ఆయా పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్నట్లు వివరించారు. పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆర్డీఓ సూచించారు. ఈ తనిఖీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ ప్రకాష్, స్థానిక ఎంపీడీఓ కమలాబాయి, మండల విద్యాధికారులు జాన్ రెడ్డప్ప, గోపాల్, జోనల్ అధికారులు, స్థానిక సీఐ బోయ శేఖర్,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లులో కూటమి విజయదుందుభి


-ఘనంగా గుంతకల్లులో కూటమి విజయోత్సవ సభ.
-మున్సిపల్ చైర్మన్‌గా శ్రీమతి యశోద గౌడ్ ఘన విజయం.
-కూటమికి అఖండ మెజార్టీ ఇచ్చిన గుంతకల్లు ప్రజలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రత్యేక కృతజ్ఞతలు..





గుంతకల్లు నవంబర్ 04 మనం న్యూస్ : మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కూటమి నాయకులు విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి పవన్ గౌడ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ పత్తి హిమబిందు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాసగిరి మణికంఠ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి కూటమి నాయకులు, శ్రేణులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... గుంతకల్లు మున్సిపల్ చైర్మన్‌గా విజయం సాధించిన శ్రీమతి యశోద గౌడ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో కూటమి తరఫున 24 మంది, బీజేపీ నుంచి ఒకరు గెలుపొందగా, 3 మంది ఇండిపెండెంట్ కౌన్సిలర్లు విజయం సాధించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఇండిపెండెంట్ కౌన్సిలర్లు కూడా కూటమిలో చేరడం ఎంతో సంతోషదాయకమని పేర్కొన్నారు.ఈ విజయానంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్ శ్రీమతి యశోద గౌడ్, కౌన్సిలర్లు... ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంని, మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిని మరియు కూటమి ముఖ్య నేతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.మున్సిపల్ చైర్మన్ శ్రీమతి యశోద గౌడ్ మాట్లాడుతూ... "నన్ను ఆదరించి 6,557 ఓట్ల అఖండ మెజార్టీతో గెలిపించిన గుంతకల్లు ప్రజలకు, నా విజయం కోసం రాత్రింబవళ్లు శ్రమించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి, కూటమి నాయకులు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని అన్నారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూడా కూటమి సత్తా చాటి, అఖండ విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇస్తామని ఈ సందర్భంగా పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయోత్సవ వేడుకల్లో గుంతకల్లు పట్టణ కౌన్సిలర్లు, పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సైకిల్ గుర్తుకు ఓటేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించండి



- ఎంపీటీసీ అభ్యర్థి రామాంజినప్ప విజ్ఞప్తి

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 04: హిందూపురం మండలం కిరికెర--2 ఎంపీటీసీ సెగ్మెంట్ పరిధిలోని ఓటర్లు ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ అభ్యర్థి బి. రామాంజినప్ప విజ్ఞప్తి చేశారు.
బుధవారం మిట్టమీదపల్లి గ్రామంలోని తన స్వగృహంలో తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. కిరికెర--2 సెగ్మెంట్ పరిధిలోని మిట్టమీదపల్లి, కె. బసనపల్లి, ఇందిరమ్మ కాలనీ, భరత్ నగర్ ప్రాంతాల్లో సుమారు 3,600 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తనను ఎంపీటీసీగా గెలిపిస్తే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రామాంజినప్ప తెలిపారు.కావున ఓటర్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

నేడే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు...

- ఒక జడ్పీటీసీ, ఏడు ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు
- పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం



గాండ్లపెంట, నవంబర్ 4 (మనం న్యూస్): గాండ్లపెంట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మండల పరిధిలోని ఒక జడ్పీటీసీ స్థానంతో పాటు ఏడు ఎంపీటీసీ స్థానాలకు నేడు పోలింగ్ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, విద్యుత్ దీపాలు, తాగునీరు తదితర సదుపాయాలను సిద్ధం చేశారు. ఎన్నికల విధులకు నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి విధులపై అవగాహన కల్పించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, సిబ్బంది కేటాయింపు, కేంద్రాలకు తరలింపు వంటి ఏర్పాట్లను పూర్తి చేశారు. అధికారుల పర్యవేక్షణలో ఏర్పాట్లు మండల ఎన్నికల అధికారి మోహన్ రావు, ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ నరసింహులు ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టారు. మండల విద్యాధికారి కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత: ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసింది. ఎస్ఐ బి. సుమతి ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. పోలింగ్ సమయంలో ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.

ఎన్నికల షెడ్యూల్ ఇలా..
ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నేడు పోలింగ్ నిర్వహించనున్నారు. అవసరమైతే నవంబర్ 6వ తేదీన రీపోలింగ్ చేపట్టనున్నారు. నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తంగా గాండ్లపెంట మండలంలో ఒక జడ్పీటీసీ, ఏడు ఎంపీటీసీ స్థానాలకు జరగనున్న ఎన్నికల పోలింగ్‌కు అధికార యంత్రాంగం అన్ని విధాలుగా సిద్ధమైంది.

ప్రచార పర్వానికి తెర.. ప్రజాతీర్పునకు వేళ..

- అధికారుల పర్యవేక్షణలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి..
- మండలవ్యాప్తంగా 30 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు..



నల్లచెరువు నవంబర్ 04 మనం న్యూస్ : మండలంలో గత కొన్ని రోజులుగా హోరాహోరీగా సాగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు గ్రామగ్రామాన తిరుగుతూ నిర్వహించిన ప్రచారానికి నేటితో కీలక ఘట్టం చేరుకుంది.ఇప్పుడు అందరి దృష్టి ఓటరు తీర్పుపైనే నిలిచింది.ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలవ్యాప్తంగా మొత్తం 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి తాహసిల్దార్ రవి నాయక్, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలియజేశారు.పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించారు.ఎన్నికల సామగ్రిని సిద్ధం చేసి పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు.గత కొద్ది రోజులుగా మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు తమదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలుసుకున్నారు. నాయకుల పర్యటనలు, కార్యకర్తల సమావేశాలు, గ్రామస్థాయి ప్రచారాలతో ఎన్నికల సందడి నెలకొంది. ప్రచారానికి తెరపడటంతో అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది.నేడు జరిగే పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సమస్యలు, అభ్యర్థులపై ప్రజల అభిప్రాయాలు వంటి అంశాలు ఓటరు నిర్ణయంలో కీలకంగా మారనున్నాయి. 30 పోలింగ్ కేంద్రాల్లో జరిగే ఓటింగ్‌తో మండల రాజకీయాల్లో ఎవరి భవితవ్యం ఎలా ఉండబోతోందన్న ఆసక్తి నెలకొంది.ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఓటు విలువైనదని,ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.





స్వంత గూటికి చేరిన సీనియర్ నాయకుడు రామచంద్రప్ప

- ఎమ్మెల్యే అమిలినేని సమక్షంలో టీడీపీ కండువా కప్పుకున్న రామచంద్రప్ప

కళ్యాణదుర్గం 04 నవంబర్ మనం న్యూస్ : బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు రామచంద్రప్పకు గత పది రోజుల క్రితం రంగయ్య మాయ మాటలు చెప్పి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు.తనకు అక్కడ కనీస మర్యాద లభించడం లేదని, ఎమ్మెల్యే అమిలినేని చేస్తున్న అభివృద్ధికి తోడుగా నిలవాలని, తమ జడ్పీటీసీ అభ్యర్థి పాలబండ్ల శ్రీరాములు గెలుపు కోసం తిరిగి స్వంత గూటికి చేరుతున్నట్లు తెలిపారు..నేడు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని రామచంద్రప్ప తిరిగి తెలుగుదేశం పార్టీలోకి చేరారు.

ధర్మ తేజ తో సమావేశమైన మున్సిపల్ చైర్మన్ బుట్టా లక్ష్మి

- త్వరలోనే కౌన్సిలర్ తో మరో సమావేశం మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చ



కళ్యాణదుర్గం 04 నవంబర్ మనంన్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల లో కూటమి తెలుగుదేశం ప్రభుత్వం అఖండ మెజార్టీ తో కళ్యాణదుర్గం కోటపై జెండా పసుపు జెండా ఎగిరింది. ఎన్నికల ఫలితాల అనంతరం మొదటిసారి యువనేత ధర్మ తేజ ను మున్సిపల్ చైర్మన్ బుట్టా లక్ష్మి బుధవారం ఆయన ఆఫీసు నందు భేటీ అయ్యారు . సమావేశంలో అత్యధిక మెజార్టీ సాధించిన వార్డులు అత్యల్ప సాధించిన వార్డులు భవిష్యత్తులో మున్సిపాలిటీ అభివృద్ధి ఫోకస్ ప్రజలకు రాజకీయ పరిస్థితుల గురించి ప్రస్తావించడం జరిగింది. అనంతరం చైర్మన్ బుట్టా లక్ష్మి నీ ధర్మతేజ ను దుప్పటి శాలువాతో సన్మానించడం జరిగింది.

ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించిన స్మరణ్ రాజ్



శింగనమల అక్టోబర్ 4 మనం న్యూస్: సింగనమల మండల కేంద్రంలోని సమరన్ రాజ్, ఐఏఎస్ ఎంపీటీసీ /జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి శింగనమల మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శింగనమల మండల రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తహసీల్దార్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ స్వీకరణ ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల సంసిద్ధత మరియు ఎన్నికల నిర్వహణకు సంబంధించి చేపట్టిన ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులను మర్యాద పూర్వకంగా కలిసిన కౌన్సిలర్



హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 04. హిందూపురం మునిసిపల్ పరిధిలో 8వ వార్డు కౌన్సిలర్ ఎస్.వెంకటరమణ బుధవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర మరియు బాలాజీని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.కౌన్సిలర్ గా మెజారిటీతో విజయం సాధించిన రమణను వారు అభినందించారు.ఈ సందర్భంగా ఎన్నికల్లో విజయం కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటామని, వారి కష్టానికి తగిన గుర్తింపు , గౌరవం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమణ మిత్ర బృందం పాల్గొన్నారు.

పోలింగ్‌లో ఓటు హక్కు వినియోగించుకునే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

- నవంబర్ 5న పరిశ్రమలకు సెలవు.. కార్మికుల వేతనాల్లో కోత విధించరాదు

- ప్రైవేటు, ప్రభుత్వ పరిశ్రమల యాజమాన్యాలకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు



పుట్టపర్తి, నవంబర్ 4 మనం న్యూస్ : ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో ప్రతి కార్మికుడూ తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకుని నవంబర్ 5వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి శ్యామ్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమల యాజమాన్యాలు తమ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పించాలని స్పష్టం చేశారు. సెలవు కారణంగా కార్మికుల వేతనాల్లో ఎలాంటి కోత విధించరాదని సూచించారు. ఎన్నికల్లో కార్మికులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించేందుకు ప్రతి పరిశ్రమ యాజమాన్యం ఈ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఓడీసీ ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



ఓబుల దేవర చెరువు నవంబర్ 4 మనం న్యూస్: ఓబుల దేవర చెరువుమండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (వీఓజ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (జీఓజ) ఎన్నికల నిర్వహణ కోసం ఓడీసీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (వీఓఏ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, అత్యంత పారదర్శకంగా మరియు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పత్రాలు మరియు ఇతర ఎన్నికల మెటీరియల్‌ను సక్రమంగా వర్గీకరించి అందుబాటులో ఉంచాలి. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సిసిటీవీ కెమెరాల నిఘా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు.పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బంది మరియు అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్,ప్రాథమిక వైద్య సదుపాయాలను సిద్ధం చేయాలని సూచించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ సమయానికి పూర్తయి, సిబ్బంది నిర్ణీత వేళకు తమ కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పక్కా ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఏఆర్ఓ రాజేంద్ర కుమార్ రెడ్డి,ఓడీసీ తహశీల్దార్ శ్రీనివాసులురెడ్డి,ఎమ్ పిడిఓ పాల్గొన్నారు.

గోరంట్లలో ఎన్నికల నిర్వహణకు

మూడు జోన్లు.. అధికారులకు బాధ్యతలు

- 69 పోలింగ్ కేంద్రాలకు ముగ్గురు జోనల్ అధికారులు నియామకం.. జోన్‌ల వారీగా విధుల కేటాయింపు

- ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేదు.. ఖచ్చితత్వంతో బాధ్యతలు నిర్వర్తించాలని ఆదేశాలు

- జోనల్ అధికారుల సంప్రదింపు నంబర్లు విడుదల.. ప్రజలు, ఎన్నికల సిబ్బందికి అందుబాటులో అధికారులు

గోరంట్ల, నవంబర్ 4 మనం న్యూస్ :
స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గోరంట్ల మండలాన్ని మూడు జోన్లుగా విభజిస్తూ జోనల్ అధికారులను నియమించారు. మండల పరిధిలోని గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ కేంద్రాలను కేటాయించి, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు మండల ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, ప్రత్యేక అధికారి డాక్టర్ ఆర్.పి. ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారు.

మొదటి జోన్ -- 26 పోలింగ్ కేంద్రాలు:
రంట్ల, గంగంపల్లి, కమ్మవారిపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొదటి జోన్‌ను ఏర్పాటు చేశారు. ఈ జోన్‌కు మండల విద్యాశాఖ అధికారి కె. గోపాల్‌ను జోనల్ అధికారిగా నియమించారు.
సంప్రదించాల్సిన సెల్ నంబర్: 9985775120

రెండో జోన్ -- 19 పోలింగ్ కేంద్రాలు:
వానవోలు-1, వానవోలు-2, గౌనివారిపల్లి, మలసముద్రం, కొండాపురం, వెంకటరమణపల్లి, పులేరు గ్రామ పంచాయతీలను రెండో జోన్ పరిధిలో చేర్చారు. ఈ జోన్ బాధ్యతలను మండల పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారి ఐ. వరప్రసాద్‌కు అప్పగించారు.
సంప్రదించాల్సిన సెల్ నంబర్: 9440931695

మూడో జోన్ -- 24 పోలింగ్ కేంద్రాలు:
బూదిలి, నర్సింపల్లి, కరావులపల్లి తండా, మందలపల్లి, గడ్డంతాండ, పుట్టగుండ్లపల్లి, మల్లాపల్లి, పాలసముద్రం, వడిగేపల్లి, రెడ్డిచెరువుపల్లి గ్రామ పంచాయతీలను మూడో జోన్ పరిధిలోకి తీసుకొచ్చారు. ఈ జోన్‌కు వ్యవసాయ అధికారి కె. శంకర్ నాయక్‌ను జోనల్ అధికారిగా నియమించారు.
సంప్రదించాల్సిన సెల్ నంబర్: 8331057697



అదేవిధంగా రిజర్వు అధికారిగా గోరంట్ల ఏఈ హౌసింగ్ గణేష్‌ను నియమించారు. ఎన్నికల విధులకు నియమితులైన అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను అత్యంత ప్రాధాన్యతతో, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, పొరపాట్లు జరిగినట్లయితే తీవ్రంగా పరిగణిస్తామని ఆర్ ఓ హెచ్చరించారు.

ఎన్నికల బందోబస్తుకు భారీ భద్రతా వలయం.. 1,383 మంది పోలీసుల మోహరింపు

-11 ఏపీఎస్పీ ప్లటూన్లతో పటిష్ట నిఘా.. డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ

-ఓటర్లను బెదిరించినా.. ప్రలోభాలకు గురిచేసినా కఠిన చర్యలు తప్పవు.. ఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరిక

-సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు.. నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి

పుట్టపర్తి, నవంబర్ 4 మనం న్యూస్: ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఓటరూ నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించుకునేలా శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు యంత్రాంగం భద్రతా కవచాన్ని సిద్ధం చేసింది. గురువారం జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసింది. మొత్తం 1,383 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు 11 ఏపీఎస్పీ ప్లటూన్లను రంగంలోకి దించుతున్నట్లు జిల్లా ఎస్పీ ఎన్. సతీష్ కుమార్ వెల్లడించారు. జిల్లాలోని 377 ఎంపీటీసీ స్థానాలు, 32 జడ్పీటీసీ స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. మొత్తం 397 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, 20 స్థానాలు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన స్థానాల్లో పోలింగ్ సజావుగా సాగేందుకు పోలీసు శాఖ ముందస్తు కార్యాచరణ రూపొందించింది. పోలింగ్ ప్రారంభం నుంచి ముగిసే వరకు ప్రతి దశను పర్యవేక్షించేలా బలగాలను వివిధ ప్రాంతాల్లో మోహరించనున్నారు.



ఎన్నికల బందోబస్తులో భాగంగా ఇద్దరు అదనపు ఎస్పీలు, ఏడుగురు డీఎస్పీలు, 35 మంది సీఐలు, 57 మంది ఎస్సైలు, ఇతర పోలీసు సిబ్బంది, హోంగార్డులు కలిపి మొత్తం 1,383 మంది విధులు నిర్వర్తించనున్నారు. వీరికి అదనంగా 11 ఏపీఎస్పీ ప్లటూన్లు భద్రతా విధుల్లో పాల్గొంటాయి. అవసరమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను సిద్ధంగా ఉంచి, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు.

గత ఎన్నికల అనుభవాలు, ప్రస్తుత పరిస్థితుల ఆధారంగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించారు. ఆయా కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించడంతో పాటు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్లు, సీసీ కెమెరాల ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించనున్నారు. రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్ రెస్పాన్స్ బృందాలు, రిజర్వ్ పోలీసు బలగాలను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వజ్ర వాహనాన్ని కూడా సిద్ధం చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసు యాక్ట్-30, బీఎన్ఎస్ఎస్ సెక్షన్-163 అమల్లో ఉన్నందున అనుమతి లేని గుంపులుగా చేరడం, పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ప్రచారం చేయడం వంటి చర్యలకు పాల్పడరాదన్నారు.

ఓటర్లను బెదిరించడం, డబ్బు లేదా ఇతర ప్రలోభాలతో ప్రభావితం చేయడం, పోలింగ్‌కు ఆటంకం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, వదంతులు, విద్వేషపూరిత పోస్టులు ప్రచారం చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్య హక్కును కాపాడటమే లక్ష్యంగా పోలీసు శాఖ పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోందని ఎస్పీ తెలిపారు.

టీడీపీ గెలిచినా.. నైతిక విజయం మాదే

- వైసీపీ సమన్వయకర్త దీపిక, చైర్మన్ అభ్యర్థి షాజియా ఆరోపణలు

- రీకౌంటింగ్‌కు సిద్ధమా? టీడీపీకి వేణురెడ్డి సవాల్

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 04. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మున్సిపల్ ఎన్నికల్లో పోలీసులు, ఎన్నికల అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరించి టీడీపీ విజయానికి సహకరించారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. మున్సిపాలిటీలో టీడీపీ విజయం సాధించినప్పటికీ నైతిక విజయం మాత్రం వైసీపీకే దక్కిందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక, చైర్మన్ అభ్యర్థి షాజియా పేర్కొన్నారు. బుధవారం హిందూపురం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నామినేషన్ల దాఖలు నుంచి ఓట్ల లెక్కింపు వరకు వైసీపీ అభ్యర్థులు, ఏజెంట్లు, నాయకులను అనేక ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పీఏలు ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా మున్సిపల్ ఎన్నికల వ్యవహారాలను ప్రభావితం చేశారని విమర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో వైసీపీ అభ్యర్థులు, ఏజెంట్లకు ఒకరకమైన నిబంధనలు అమలు చేయగా, టీడీపీ, బీజేపీ, జనసేన అభ్యర్థులకు మరోరకంగా వ్యవహరించారని ఆరోపించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. వైసీపీ అభ్యర్థులు గెలిచినట్లు తేలినప్పటికీ రీకౌంటింగ్ పేరుతో ఇబ్బందులకు గురిచేశారని, రీకౌంటింగ్‌లో గెలిచిన అభ్యర్థులకు సైతం డిక్లరేషన్ ఫారాలు ఇవ్వలేదని ఆరోపించారు. కొన్ని చోట్ల జారీ చేసిన డిక్లరేషన్ ఫారాలను టీడీపీ నాయకులు చించివేసినా అధికారులు స్పందించలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా 29వ వార్డులో వైసీపీ అభ్యర్థి విజయం సాధించినప్పటికీ ఓడిపోయినట్లు ప్రకటించి, టీడీపీ అభ్యర్థికి గెలుపు ధ్రువీకరణ పత్రం అందజేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కౌంటింగ్ సమయంలో నిబంధనలకు విరుద్ధంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు మార్చారని, దీని కారణంగానే గెలిచే అవకాశమున్న వైసీపీ అభ్యర్థులు ఓటమి పాలైనట్లు ప్రకటించారని ఆరోపించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు వేణురెడ్డి మాట్లాడుతూ మాజీ మున్సిపల్ చైర్మన్ రావిళ్ల లక్ష్మి ఎన్నికల్లో విజయం సాధించారని చెబుతున్న టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణపై ప్రమాణం చేసి చెప్పగలరా అని ప్రశ్నించారు. నిష్పక్షపాతంగా రీకౌంటింగ్ నిర్వహించాలని, అందులో రావిళ్ల లక్ష్మి విజయం సాధించినట్లు నిరూపితమైతే తాను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు. మున్సిపాలిటీలో టీడీపీ అధికారికంగా విజయం సాధించినప్పటికీ, ఎన్నికల ప్రక్రియలో జరిగిన పరిణామాల దృష్ట్యా నైతిక విజయం వైసీపీకే దక్కిందని, ఈ విషయం ప్రజలందరికీ తెలుసని వైసీపీ నాయకులు పేర్కొన్నారు.



ఎన్నికల ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వొద్దు

- పంపిణీ, ఓట్ల లెక్కింపు కేంద్రాలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- స్ట్రాంగ్ రూమ్‌ల భద్రత నుంచి మౌలిక సదుపాయాల వరకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశం

కొత్తచెరువు, నవంబర్ 04 మనం న్యూస్

ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశం పక్కాగా ఉండాలి.. పోలింగ్ సామగ్రి పంపిణీ నుంచి ఓట్ల లెక్కింపు వరకు ఎక్కడా చిన్నపాటి నిర్లక్ష్యానికి కూడా తావుండకూడదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కొత్తచెరువు మండలంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేసిన కేంద్రాలను ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కేంద్రాన్ని, బాలికల ఉన్నత పాఠశాలలో సిద్ధం చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించారు. పంపిణీ ప్రక్రియలో పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్యాలెట్ పెట్టెలు, ఇతర ఎన్నికల సామగ్రిని క్రమబద్ధంగా, వేగంగా అందజేయాలని సూచించారు.







కౌంటింగ్ కేంద్రాల్లో స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగించడంతోపాటు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు తాగునీరు, నిరంతర విద్యుత్, షామియానాలు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

అత్యవసర వైద్య సహాయం కోసం ప్రథమ చికిత్స సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని, కౌంటింగ్ కేంద్రాల్లో అగ్నిమాపక పరికరాలు, విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా జనరేటర్లను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటిస్తూ, సమన్వయంతో విధులు నిర్వహించి ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా,

నేడే స్థానిక సమరం.. ఎన్నికలకు సర్వం సిద్ధం

-శ్రీ సత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు భారీ ఏర్పాట్లు
-32 జెడ్పీటీసీ స్థానాలకు 141 మంది అభ్యర్థులు పోటీ...397 ఎంపీటీసీ స్థానాల్లో 20 ఏకగ్రీవం.. 377 స్థానాలకు పోలింగ్
-జిల్లావ్యాప్తంగా 11,35,917 మంది ఓటర్లు
1,320 పోలింగ్ కేంద్రాలు.. 1,850 మంది పోలీసులతో పటిష్ట భద్రత
-283 సున్నిత, 377 అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల గుర్తింపు...ఎన్నికల నిర్వహణకు 7 కౌంటింగ్ కేంద్రాలు.. 268 కౌంటింగ్ టేబుళ్లు

పుట్టపర్తి నవంబర్ 4 మనం న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. గురువారం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టింది. జిల్లాలో మొత్తం 32 జెడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నోటిఫై చేయగా, ఒక్క స్థానం కూడా ఏకగ్రీవం కాలేదు. దీంతో మొత్తం 32 స్థానాల్లో 141 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. అదేవిధంగా 397 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు ప్రకటించగా, 20 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 377 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ స్థానాల్లో 990 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 11,35,917 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 5,66,776 మంది పురుషులు, 5,69,112 మంది మహిళలు, 29 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 1,320 పోలింగ్ కేంద్రాలను గుర్తించగా, వీటిలో 283 సున్నితమైనవి, 377 అత్యంత సున్నితమైన పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించేందుకు 660 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, 170 కేంద్రాల్లో వీడియోగ్రఫీ, 490 కేంద్రాల్లో సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. ఎన్నికల విధుల కోసం 32 మంది రిటర్నింగ్ అధికారులు, 32 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, 1,584 మంది ప్రిసైడింగ్ అధికారులు, 6,336 మంది ఇతర పోలింగ్ సిబ్బందిని నియమించారు. వీరితో పాటు 104 మంది జోనల్ అధికారులు, 300 మంది మైక్రో అబ్జర్వర్లను అందుబాటులో ఉంచారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ పూర్తి చేయడంతో పాటు పోలింగ్ సామగ్రి కూడా సరిపడా సిద్ధం చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పోలింగ్ నిర్వహణకు 359 వాహనాలను వినియోగించనున్నారు. వీటిలో 163 భారీ వాహనాలు, 196 చిన్న వాహనాలు ఉన్నాయి. 32 పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామగ్రి పంపిణీకి ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఎన్నికల భద్రత కోసం మొత్తం 1,850 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. వీరిలో 7 మంది డీఎస్పీలు, 32 మంది సీఐలు, 62 మంది ఎస్ఐలు, 792 మంది కానిస్టేబుళ్లతో పాటు 885 మంది ఇతర సిబ్బంది ఉన్నారు. ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు కోసం 7 కౌంటింగ్ కేంద్రాలు, 268 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేశారు. 295 మంది కౌంటింగ్ సూపర్‌వైజర్లు, 590 మంది కౌంటింగ్ సహాయకులను నియమించారు. మొత్తంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి కావడంతో రేపటి పోలింగ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

మీ ఆడబిడ్డగా మీ ముందుంటా -- ఆశీర్వదించి ఎంపిటిసిగా గెలిపించండి.

హిందూపురం (మనం న్యూస్) నవంబర్ 04. హిందూపురం మండలం గ్రామపంచాయతీ ఎంపీటీసీ ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న మహబూబ్ జాన్ ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం సంతేబిదనూరులోని ఆమె స్వగృహంలో తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. తన భర్త జిలాన్ భాష వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అంతే కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించారని ప్రస్తుతం ఎంపీటీసీగా మహబూబ్ జాన్ అను నేను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీగా పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబ్ జాన్ కోరారు. ఎంపీటీసీగా ఓటర్లు గెలిపిస్తే గ్రామ పంచాయతీ సమస్యలు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె అన్నారు. గురువారం జరుగు ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.